

## కేటీఆర్ రోడ్ షో.. నేతల్లో కొత్త జోష్

ఎల్బీనగర్, నవంబర్ 21: ఎల్బీనగర్ నియోజకవర్గంలో సోమవారం రాత్రి మంత్రి కేటీఆర్ నిర్వహించిన రోడ్ షోతో బీఆర్‌ఎస్ శ్రేణుల్లో కొత్త జోష్ వచ్చింది. బీఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ.. మంత్రి కేటీఆర్ చేపట్టిన రోడ్ షోతో బీఆర్‌ఎస్ శ్రేణులు నూతన ఉత్సాహంతో కనిపించారు. ప్రజా ప్రభుత్వాన్ని గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని మన్సూరాబాద్ చౌరస్తా, బీఎన్‌రెడ్డినగర్ చౌరస్తా, నందనవనం చౌరస్తా, పీఅండ్‌టీ కాలనీ చౌరస్తాల్లో కేటీఆర్ రోడ్ షోలు నిర్వహించారు. నాగోలు డివిజన్‌లోని నాగోలు బ్రిడ్జి నుంచి ప్రారంభమై మన్సూరాబాద్, హయత్‌గర్, వనస్థలిపురం, బీఎన్‌రెడ్డినగర్, హస్తినాపురం, చంపాపేట, లింగోజిగూడ డివిజన్ల మీదుగా గడ్డిఅన్నారం, చైతన్యపురి డివిజన్లను కవర్ చేస్తూ సాగింది. ప్రతి డివిజన్‌లోనూ అనూహ్య స్పందన లభించింది. ఒక్క పీఅండ్ టీ కాలనీ జంక్షన్ వరకు చేరుకునే సరికి ప్రచార సమయం దాటిపోవడంతో తను కోసం భారీగా వచ్చిన ప్రజలకు అభివాదాలు, గెలుపు చిహ్నలు చూపుతూ ముందుకు కదిలారు. కేటీఆర్ రాకను స్వాగతిస్తూ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమ మద్దతును తెలిపారు.



ఎల్బీనగర్‌లో బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలుపుతున్న ఎంఆర్‌పీఎస్ టీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్యమాదిగ తదితరులు

## బీఆర్‌ఎస్‌తోనే మాదిగల అభివృద్ధి

మన్సూరాబాద్, నవంబర్ 21: మాదిగల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేసి ఎమ్మెల్యేగా దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని ఎంఆర్‌పీఎస్ టీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్యమాదిగ కోరారు. ఎల్బీనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎల్బీనగర్ నియోజకవర్గంలో 60 వేల మంది మాదిగలు, మాదిగ ఉపకులాలకు చెందిన ప్రజలు ఉన్నారని ఉన్నారని తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో మాదిగల సంక్షేమ భవనానికి 2 వేల గజాల స్థలం.. రూ. 2 కోట్ల నిధులు కేటాయిస్తామని ప్రకటించిన బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని తమ భుజస్కాంధలపై వేసుకుని గెలిపించుకుంటామని తెలిపారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేండ్లు గడిచిన ఎస్సీ వర్గీకరణ చేయలేదని.. కమిటీలు, కమీషన్ల పేరిట కాలయాపన చేయాలని చూస్తుందని విమర్శించారు. దళితుల సంక్షేమాన్ని పట్టించుకోని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన దళితబంధు పథకం ద్వారా దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్‌ఎస్‌తోనే మాదిగల అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జాతీయ కార్యదర్శి జీడి నర్సింహా, జిల్లా అధ్యక్షుడు సూర్యప్రకాశ్, అందె రుక్కమ్మ, మంద జయన్న, ఉపేందర్, సంగపాక ఏసోబు, సుగుణమ్మ, రమణమ్మ, నల్ల నర్సింహ, లక్ష్మి, సైదులు, ఎల్లయ్య, వర్కాల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# వేలాది కోట్లతో అభివృద్ధి.. ఆదర్శంగా ఎల్బీనగర్

- పేదల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం
- బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



ఆటోనగర్‌లోని హరిణ వనస్థలి నేషనల్ పార్కులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, నవంబర్ 21: సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో వేలాది కోట్లతో ఎల్బీనగర్‌లో అభివృద్ధి చేపట్టి ఆదర్శంగా తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. హయత్‌నగర్ పరిధి లెక్చరర్స్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటోనగర్‌లోని హరిణ వనస్థలి నేషనల్ పార్కులో మంగళవారం నిర్వహించిన కార్తిక మాస వనభోజన మహోత్సవానికి ఆయన హాజరై ప్రసంగించారు. విజయవాడ జాతీయ రహదారికి ముఖ ద్వారంగా ఉన్న ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ప్రధాన కూడళ్లలో నెలకొన్న ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం వేలాది కోట్లతో ఫ్లైఓవర్లు, అండర్‌పాస్ రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా ఎన్నో నిరుపేద కుటుంబాల్లో జరిగిన వివాహాలకు ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులను యథావిధిగా కొనసాగించే అవకాశం కల్పించాలని కోరారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి కమలా సుధీర్‌రెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ బీఆర్‌ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు కొసనం ధనలక్ష్మి, నాయకులు ఆనంద్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఆటోనగర్‌లోని హరిణ వనస్థలి నేషనల్ పార్కులో ఏర్పాటు చేసిన కార్తికమాస వనభోజన కార్యక్రమానికి హాజరైన లెక్చరర్స్ కాలనీవాసులు

### బీఆర్‌ఎస్ సర్కార్.. హ్యాట్రిక్

చంపాపేట, నవంబర్ 21: బీఆర్‌ఎస్ సర్కార్ హ్యాట్రిక్ ఖాయమని బీఆర్‌ఎస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ తెలిపారు. కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కర్మన్‌ఘాట్ శుభోదయ కాలనీ, క్రాంతినగర్ కాలనీల్లో శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటేసి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్ రెడ్డి, మహిళా వింగ్ అధ్యక్షురాలు శాగ రోజారెడ్డి, ఉపాధ్యక్షురాలు వసంతరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సుంకోజు కృష్ణమాచారి, హనుమాన్ ఆలయ ధర్మకర్త గోగిరెడ్డి అంజిరెడ్డి, నాయకులు మేక సురేందర్‌రెడ్డి, గౌరీదేవి, మద్దెల నరేశ్, పంగ శ్యామ్‌కుమార్, కత్తుల రాంబాబు, వెంకటకృష్ణ, చేగోని మల్లేశ్‌గౌడ్, చీర తిరుమలేశ్, శ్రీనివాస్ కురుమ, శివగౌడ్, చందుయాదవ్, జగదీశ్ గౌడ్, జయప్రసాద్‌రెడ్డి, పన్నా ముదిరాజ్, చీర సాయినాథ్, నాగరాజ్, కొండ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



కర్మన్‌ఘాట్ శుభోదయ కాలనీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నియోజకవర్గం ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, తదితరులు

### అభివృద్ధి, సంక్షేమానికే ఓటు వేయండి

వనస్థలిపురం, నవంబర్ 21: అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో నడిపిస్తున్న బీఆర్‌ఎస్ పార్టీకే ఓటు వేయాలని బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు చాపల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం వనస్థలిపురం డివిజన్ హస్తినాపురం ఈస్ట్ ప్రాంతంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

### మన్సూరాబాద్‌లో జోరుగా ప్రచారం

మన్సూరాబాద్, నవంబర్ 21: బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతుగా హయత్‌నగర్ పరిధి వినాయక్ నగర్‌కాలనీలో మంగళవారం మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధానకార్యదర్శి జెట్టా మహేశ్వర్, నాయకులు జక్కిడి రఘువీర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, అత్తాపురం రాంచంద్రారెడ్డి, పారంద నర్సింగ్‌రావు, నాయిని నరేందర్‌రెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### కారు గుర్తుకు ఓటేసి సుధీర్‌రెడ్డిని గెలిపించండి

హయత్‌నగర్, నవంబర్ 21: కారు గుర్తుకు ఓటు వేసి అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్ అభ్యర్థించారు. హయత్‌నగర్ డివిజన్‌లోని ఓల్డ్ విలేజ్, హుడాసాయినగర్ కాలనీల్లో వేర్వేరుగా ఇంటింటికీ తిరుగుతూ బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు గుడాల మల్లేశ్ ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు అంజలిగౌడ్, నాయకులు ముత్యాల చంద్రశేఖర్‌రావు, బాలకృష్ణ యాదవ్, లింగం మనోజ్, ఎల్బీనగర్ మహిళా విభాగం జనరల్ సెక్రటరీ టి.లీల తదితరులు పాల్గొన్నారు.




వినాయక్‌నగర్ కాలనీలో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి



హస్తినాపురం ఈస్ట్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న చాపల శ్రీనివాస్ యాదవ్, మహిళలు



హుడాసాయినగర్ కాలనీలో ఇంటింటికీ ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు అంజలిగౌడ్, టి.లీల



హయత్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్